గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 23-10-2020

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-10-23 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2020-10-24 | 2020-10-25 | 2020-10-26 | 2020-10-27 | 2020-10-28 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 20.0 | 6.0 | 5.0 | 7.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.6 | 33.4 | 33.6 | 33.4 | 34.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.8 | 24.8 | 24.3 | 24.1 | 24.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 87 | 84 | 86 | 84 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 71 | 67 | 62 | 69 | 65 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.8 | 6.0 | 5.6 | 4.9 | 5.1 |
| గాలి దిశ (డిగ్రీ) | 252 | 296 | 30 | 68 | 189 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 6 | 6 | 7 | 5 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

మినుము, పెసర విత్తుకొనే రైతులు తప్పనిసరిగా కిలో విత్తనానికి 2.5 గ్రా. థైరామ్ / కాప్టాన్ తో విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నది. వరి కోతలు చేపట్టే రైతులు పొడి వాతావరణంలో కోసి భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో పాముపొడ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ. (లేక) హెక్సాకోనజోల్ 2 మి.లీ. (లేక) నేటివో 2 గ్రా. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వేరుశనగ | • నీటి వసతి కింద నవంబర్ లో రబీ వేరుశనగ విత్తేందుకు సిద్ధ పడుతున్న రైతులు ధరణి, నారాయణి, కదిరి-6 వంటి రకాలను ఎన్నుకొని విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మొగ్గ దశ మొదలయ్యే అవకాశం ఉన్నందున మారుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి (లేక) 5 శాతం వేప గింజల కషాయం (5% NSKE) (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | ప్రస్తుత వాతావరణంలో అధిక వర్షం కురిసే ప్రాంతాల్లో మిరపలో నారు కుళ్ళు ఆశించడానికి అనుకూలం. నారుకుళ్ళు నివారణగా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. / లీ. నీటికి (లేక) బోర్డాకస్ మిశ్రమం 1 శాతం పిచికారి చెయ్యాలి. |